# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## ప్రాంతీయ వార్తలు

తేదీ: 25-03-2025　　　　　సమయం : సాయంకాలం 6 గం. 10 ని. లు

## ముఖ్యాంశాలు

- ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు.
- చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత తెలిపారు.
- రాజధాని అమరావతిలో 90 శాతం పనుల టెండర్లు పూర్తయ్యాయని పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ వెల్లడించారు.
- రాష్ట్రంలో 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

====================

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం వచ్చే నెల మొదటి వారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలియజేశారు. అమరావతిలో ఈరోజు నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మించే ప్రక్రియ చేపట్టామని సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందించాలన్నారు. 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నూతన ఉపాధ్యాయ నియామకాలు పూర్తి కావాలని అధికారులకు స్పష్టం చేశారు.

(వాయిస్ 30 సెకన్లు)

అదే విధంగా మే నెలలో “తల్లికి వందనం” పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. 15 వేల రూపాయల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింప చేస్తామని ముఖ్యమంత్రి పేర్కొంటూ....

(వాయిస్ 25 సెకన్లు)

====================

నేతన్నలకు 365 రోజులు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత తెలిపారు. ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడ నగరంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను ఈరోజు ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ.. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభించామని తెలిపారు. ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని వెల్లడించారు. ఎన్నికల్లో చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు.

====================

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పి. నారాయణ ఈరోజు రాజధాని అమరావతిలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ప్రధాన కార్యదర్శుల భవనాలను సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయని కానీ గత ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిపించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలను పరిష్కరించామన్నారు. 90 శాతం పనుల టెండర్లు పూర్తయ్యాయని మంత్రి నారాయణ మాట్లాడుతూ...

(వాయిస్ 30 సెకన్లు)

====================

యువత బెట్టింగ్ కు దూరంగా ఉండాలని కర్నూలు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) విక్రాంత్ పాటిల్ సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభమొస్తుందని అమాయక ప్రజలను మోసగించేందుకు కొంతమంది పని చేస్తున్నారని తెలిపారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ లో కొందరు మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కర్నూలు జిల్లాలో ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే 100 లేదా 112కు సమాచారం ఇవ్వాలని.. ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

విరామం

====================

ప్రపంచానికి భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దేందుకు వికసిత్ భారత్ - 2047 లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని స్థానిక కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 కార్యక్రమాన్ని ఈరోజు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా "ఒక దేశం – ఒకే ఎన్నిక" అనే అంశంపై యువత అభిప్రాయాలు తెలుసుకునేందుకు వీలవుతుందన్నారు. దేశంలో లోక్ సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు, సమయం ఆదా అవుతుందని.. తద్వారా సమర్ధవంతమైన పరిపాలనను ప్రజలకు అందిచ్చవచ్చని చెప్పారు.

====================

రాష్ట్రంలో 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఈరోజు 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉప సంఘం రెండవ సమావేశం జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంవోయూల స్థితిగతులను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. ఇప్పటి వరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 8 లక్షల 73 వేల 220 కోట్ల రూపాయల పెట్టు బడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5 లక్షల 27 వేల 824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలువురు

పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపిస్తున్నారని, వారికి అవసరమైన భూకేటాయింపులతో పాటు అనుమతులు, రాయితీలు త్వరితగతిన మంజూరు చేయాలని మంత్రి నారా లోకేశ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.

====================

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో హస్త కళాకారుల ప్రదర్శన (హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పో) గత నాలుగు రోజులుగా జరుగుతోంది. హస్త కళాకారుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (EPCH) సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 70 మందికి పైగా హస్త కళాకారులు పాల్గొని వివిధ రకాల వస్తువుల ప్రదర్శించారు. 20 రాష్ట్రాలకు చెందిన స్టాల్స్ లో అంకుర సంస్థలతో పాటు ఏటి కొప్పాక, లేసు, కలంకారి, ఫైబర్, అరటి జూట్ తో తయారు చేసిన ఉత్పత్తులు ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్థానిక ఉత్పత్తులను కొనడం ద్వారా, హస్త కళాకారులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని లేసు ఎగుమతి దారులు కలవకొలను తులసీరావు మాట్లాడుతూ...

(వాయిస్ 27 సెకన్లు)

====================

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 120వ సంచిక ఈనెల 30వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది. మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు, సలహాలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 28వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

====================

దిగువ ట్రోపో ఆవరణంలో దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయని.. వీటి ఫలితంగా రాష్ట్రంలో రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ క్రమంగా పెరిగే అవకాశముందని వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో ఉష్ణోగ్రతలు నంద్యాలలో అత్యధికంగా 39 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైందని, అనకాపల్లి జిల్లాలో 2 సెంటీమీటర్ల వర్షం కురిసిందని వాతావరణ శాఖాధికారులు తెలియజేశారు.

====================
====================